ఎన్నికల నియమావళిని విధిగా పాటించాలి



రాజకీయ పార్టీ నాయకులతో సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో సూర్యనారాయణరెడ్డి



ప్రభుత్వ ఆస్తులపై ఉన్న పోస్టర్లను తొలగించే పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో



చిన్నమల్లవరం పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న ఎస్సై తిరుపతిరావు

- చీరాల నియోజకవర్గ ఆర్వో, ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి

చీరాల టౌన్: రాజకీయపార్టీల నాయకులు, అభ్యర్థులు విధిగా ఎన్నికల నియమావళిని పాటించాల్సిందేనని చీరాల నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం చీరాల ఆర్డీవో కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల అధికారి అన్నీ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఎన్నికల అధికారి మాట్లాడుతూ చీరాల నియోజకవర్గం (106)లో ఫారం 6తో పాటుగా మృతిచెందిన వారి ఓట్లు తొలగింపు, ఓటరు సర్వే బూత్ లెవల్ అధికారులతో నిష్పక్షపాతంగానే చేశామన్నారు. శనివారం నుంచి ఎన్నికల కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలులోకి వచ్చిందని, అన్ని రాజకీయ పార్టీలు విధిగా ఈసీ ఆదేశాలు పాటించి నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. ఎన్నికలు, ప్రచారాలకు వినియోగించే వాహనాలకు విధిగా ఆన్‌లైన్‌లో సువిధలో నమోదు చేసుకుని అనుమతులు పొందాలన్నారు. రాజకీయ పార్టీల సభలు స్కూల్ మైదానాల్లో నిర్వహించకూడదని, దేవాలయాలు, మసీదులు, చర్చిల్లో రాజకీయపరమైన ప్రచారాలు చేయకూడదన్నారు. విద్వంశాలు, వైషమ్యాలను రెచ్చగొట్టేలా మత, కుల పరమైన అంశాలను ప్రస్తావిస్తు పాంప్లేట్స్, వాల్‌పోస్టర్లు వేయకూడదన్నారు. రాజకీయ పార్టీల పాంప్లేట్స్, వాల్‌పోస్టర్లకు ముద్రణ ప్రింటింగ్ పేరు, నిర్వహకులు పేర్లు, బిల్లులు తప్పకుండా తీసుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచే అభ్యర్థులు, రాజకీయపార్టీల నేతలపై వివిధ రకాల బృందాలు పర్యవేక్షణ చేస్తారన్నారు. ప్రభుత్వ స్థలాలు, కార్యాలయాల గోడలపై పెయింటింగ్‌లు వేయకూడదన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాలు విధిగా పాటించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా రాజకీయ పార్టీలు సహకారం అందించాలన్నారు. ఎన్నికల్లో వినియోగించే వీవీప్యాట్స్, ఈవీఎంలు భద్రపరిచేందుకు సెయింటాన్స్ ఇంజనీరింగ్ కళాశాలను ఎంపిక చేశామని తెలిపారు. అలానే ఎన్నికల్లో ఓట్లు లెక్కింపుకు బాపట్ల జిల్లా కేంద్రంలో బాపట్ల ఇంజినీరింగ్ కళాశాలను జిల్లా ఎన్నికల అధికారి కౌంటింగ్ కేంద్రంగా ఎంపికచేశారని రాజకీయ పార్టీల నాయకులకు ఆర్వో వివరించారు. ఈసమావేశంలో డీటీలు సురేష్, రీసర్వే డీటీ అర్జున్, వైఎస్సార్ సీపీ, బీజేపీ, సీపీఎం, కాంగ్రెస్, జనసేన, బీఎస్పీ పార్టీల నాయకులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు..

కొద్ది రోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో అన్నీ వసతులను ఏర్పాటు చేస్తున్నామని ఏఈఆర్‌వో, మండల తహశీల్దార్ కె.నాసరయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని ఈపురుపాలెం, తోటవారిపాలెం, పిట్టువారిపాలెం తదితర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఏఈఆర్‌వో పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో వసతులైన విద్యుత్, మంచి నీరు, దివ్యాంగ ఓటర్లకు కావాల్సిన రెయిలింగ్ వంటి సౌకర్యాలను పరిశీలించారు. ఈసందర్భంగా ఏఈఆర్‌వో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను ప్రశాంతకర వాతావరణంలో నిర్వహించి ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఓటర్లు స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని ఏఈఆర్వో తెలిపారు. ఏఈఆర్వోతో పాటు మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శేఖర్, వీఆర్వో శ్రీను, సిబ్బంది ఉన్నారు.

ఎన్నికల నియమావళి పాటించండి..

బల్లికురవ: మోడల్ ఆఫ్ కాండక్ట్ కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళిని పాటించాలని ఎంపీడీవో హనుమారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని గుంటుపల్లి, పెదఅంబడిపూడి, కొమ్మినేనివారిపాలెం, వైదన, కొప్పెరపాడు, ఎస్ఎల్ గుడిపాడు, ముక్తేశ్వరం, చెన్నుపల్లి, కోణిదెన గ్రామాలను ఆయన పరిశీలించారు. రాజకీయ పార్టీ ఫ్లెక్సీలు తొలగింపుతోపాటు ప్రభుత్వ ఆస్తులైన భవనాలపై ఉన్న పోస్టర్లను తొలగించాలన్నారు. గ్రామాల్లో విశాంత్రి బల్లలపై ఉన్న నేతల ఫోటోలకు స్టిక్కర్లు అంటించాలన్నారు. ఈయన వెంట కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ సీహెచ్ కోటేశ్వరరావు, సచివాలయ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ను పరిశీలించిన ఎస్సై..

జే.పంగులూరు: మండల పరిధిలోని పలు గ్రామాల పోలింగ్ బూత్‌లను మంగళవారం ఎస్సై తిరపతి రావు తన సిబ్బందితో పరిశీలించారు. చిన్నమల్లవరంలోని 20వ పోలింగ్‌బూత్‌ను పరిశీలించి ఎస్సై మాట్లాడుతూ మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌లను పరిశీలించామన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి పోలింగ్ బూత్‌ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

హనిమిరెడ్డిని కలిసిన రాష్ట్ర ఎంపీపీ సంఘ అధ్యక్షుడు



హనిమిరెడ్డిని సత్కరిస్తున్న హనుమంతరావు

అద్దంకి రూరల్: రాష్ట్ర ఎంపీపీ సంఘ అధ్యక్షుడు, అమరావతి ఎంపీపీ మేకల హనుమంతరావు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో అద్దంకి అసెంబ్లీ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీలు పాల్గొన్నారు.

నాలుగు పూరిళ్లు దగ్ధం



మంటలార్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

మార్టూరు: అగ్ని ప్రమాదంలో నాలుగు పూరిళ్లు దగ్ధమయ్యాయి. ఈఘటన మండలంలోని రాజుపాలెం గ్రామంలో మంగళవారం మధ్యాహ్నం జరిగింది. బాధితుల వివరాల మేరకు.. స్థానిక జయంతి నగర్ కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కాలనీలోని వేటగిరి ప్రసాదు, వేటగిరి సముద్రాలు, మెరికా రజని, పొట్లూరి మాణిక్యమ్మలకు చెందిన పక్క పక్క నివాసాలు అగ్నికి ఆహుతయ్యాయి. చిలుకలూరిపేట నుంచి వచ్చిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. మొత్తం సుమారు రూ.3 లక్షలు ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు తెలిపారు.

క్లుప్తంగా

అయోధ్య రామిరెడ్డిని కలిసిన బాలాజీ



అయోధ్యరామిరెడ్డికి పుష్పగుచ్ఛం ఇస్తున్న యడం బాలాజీ

పర్చూరు (యద్దనపూడి): జిల్లా రీజనల్ కోఆర్డినేటర్, రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డిని మంగళవారం రాత్రి తాడేపల్లిలో వారి నివాసంలో పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులపై ఇరువురు చర్చించారు. బాలాజీ వెంట పలువురు నాయకులు ఉన్నారు.

డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న మండల కన్వీనర్

బల్లికురవ: రోడ్డు ప్రమాదంలో చనిపోయిన లారీడ్రైవర్ కుటుంబానికి మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ ముద్దపాటి శంకర్ మంగళవారం రూ. 50 వేలు ఆర్థిక సాయం అందించారు. మండలంలోని నక్కబొక్కలపాడు ఎస్సీ కాలనికి చెందిన బండి నాగయ్య (24) గత నెల 27వ తేది కాకినాడ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన విషయం విదితమే. మృతునికి భార్య లిల్లీ రేస్ ఓ కుమార్తె, ఓ కుమారుడు ఉన్నారు. రెక్కాడితేగాని డొక్కనిండని కుటుంబానికి అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి ఆదేశాల మేరకు మృతుడి కుటుంబాన్ని ఒదార్చి శంకర్ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన పరిహారాలను అందేందుకు కృషిచేస్తానని శంకర్ ప్రకటించారు.

జిల్లా చెక్ పోస్టును ప్రారంభించిన పోలీసులు




చెక్ పోస్టును పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాసరావు

చినగంజాం: రాష్ట్రంలో మే 13న జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఇంకొల్లు సర్కిల్ పరిధిలోని చినగంజాం జాతీయ రహదారిపై చెక్ పోస్టును మంగళవారం పోలీసులు ప్రారంభించారు. ఇంకొల్లు సీఐ బత్తుల శ్రీనివాసరావు, ఎస్ఐ ఎం శ్రీనివాసరావులు జాతీయ రహదారిపై ఉన్న టోల్ గేట్ వద్ద చెక్ పోస్టును ఏర్పాటు చేశారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జాతీయ రహదారిపై వాహనాలను పరిశీలించి పంపనున్నట్లు తెలిపారు. డబ్బు, మద్యంతో పాటు ఏ ఇతర వస్తువులైన ఎటువంటి అనుమతులు, ఆధారాలు లేకుండా తరలిస్తే వెంటనే సదరు వాహనాలను సీజ్ చేసి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

22 నుంచి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

కారంచేడు: ఈనెల 22వ తేదీ నుంచి 26వ తేదీ వరకు మండల కేంద్రం కారంచేడు తిరుమలనగర్‌లో కొలువైన భూసమేత వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో 22వ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు నందూరి శ్రీనివాసవర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆశ్రమ పీఠాధిపతులు శ్రీశైలనాథన్, ప్రణవానందగిరి స్వామివారి దివ్య ఆశీస్సులతో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు. 24వ తేదీన స్వామి దంపతుల శాంతి కల్యాణం నిర్వహిస్తామన్నారు. 25న లక్ష తులసీదళార్చన, 26వ తేదీన స్వామివారికి విశేష పూజలు, గ్రామోత్సవాలను నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు.

జేఏఎస్ క్యాంపులతో ఆరోగ్యం



బల్లికురవ: జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులతో గ్రామాల వారీగా ఇంటింటా అందరికి ఆరోగ్యం అందిస్తున్నట్లు గుంటుపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారులు షేక్ రమీజ్ అహ్మద్, రవితేజ తెలిపారు. మండలంలోని చెన్నుపల్లి గ్రామంలో మంగళవారం జేఏఎస్ రెండో విడత క్యాంపు నిర్వహించారు. క్యాంపులో భాగంగా 322 మందికి వివిధ రకాల పరీక్షలతో మందులు పంపిణీ చేశారు. వీరిలో ఇరువురిని ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ వైద్యశాలలకు రిఫర్ చేశారు.

రాష్ట్రానికి మళ్లీ సీఎం జగనన్నే

- గోపాలపురంలో 'పల్లెపల్లెకు హనిమిరెడ్డి'



చిన హనిమిరెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు



వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చిన హనిమిరెడ్డి

అద్దంకి రూరల్: ప్రజారంజక పాలన అందించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డినే ప్రజలు మళ్లీ సీఎంను చేసుకుంటారని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని గోపాలపురం గ్రామంలో పల్లెపల్లెకు హనిమిరెడ్డి కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి వచ్చిన హనిమిరెడ్డికి గ్రామస్తులు డప్పువాయిద్యాలతో ఘనస్వాగతం పలికారు. దీనిలో భాగంగా ఇంటింటికీ తిరుగుతూ ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరిస్తూ అందుతున్న సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలనలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారన్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నను సీయంను చేసుకోవాలన్నారు. ప్రజల్లో జగనన్నకు ఉన్న ఆదరణ చూసి భయపడి అన్ని పార్టీలు కలిసి కట్ట కట్టుకుని వస్తున్నాయన్నారు. ఎంతమంది కలిసి వచ్చిన సీయంకు ఎదురులేదన్నారు. ప్రజలే జగనన్నకు స్టార్ క్యాంపెయినర్లు అన్నారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి ప్రతిపక్షాల కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. ప్రతి ఇంట్లో మంచిజరిగితేనే ఓటు వేయమన్న దమ్మున్న నాయకుడు మన జగనన్న అన్నారు. ప్రజలంతా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల బూటకపు మాటలను నమ్మవద్దన్నారు. జగనన్న తనకు సీటు కేటాయించటంతో సిట్టింగ్ ఎమ్మెల్యేకు వణుకు మొదలైందన్నారు. తనపై ఎల్లో మీడియాతో కలిసి దుష్ప్రచారం చేసి శునకానందం పొందుతున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, స్థానిక నాయకులు గుజ్జుల జగన్‌మోహన్‌రెడ్డి, చౌదరిబాబు, సోని, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పరీక్షలు



బల్లికురవలో ప్రశ్నపత్రాలను పరిశీలిస్తున్న పరిశీలకుడు రవీంద్రనాథ్‌రెడ్డి

బల్లికురవ: మాస్ కాపియింగ్‌కు అవకాశం లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా పదో తరగతి పరీక్షల పరిశీలకుడు కె. రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బల్లికురవ, పెద అంబడిపూడి, ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదోతరగతి పరీక్షలను అక్కడి వసతులను ఆయన పరిశీలించి సంతృప్తి చెందారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జంబ్లింగ్ విధానంలో విద్యార్థులు పరీక్షలు రాయటం బాగానే ఉంది. ఉప్పుమాగులూరు, కొణిదెన ఉన్నత పాఠశాలల విద్యార్థులు 10 నుంచి 16 కిలో మీటర్ల దూరంలోని పెద అంబడిపూడి ఉన్నత పాఠశాలకు వెళ్లి పరీక్షలు రాయటం ఏంటన్నారు. బల్లికురవలోనే రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేస్తే దూరం తగ్గుతుంది కదా అని ఎంఈవో 1,2 వస్తం నాయక్, రమేషబాబులను కోరారు. బల్లికురవ ఉన్నత పాఠశాలలో భవనాలు వసతులు బాగా ఉన్నందున వచ్చే విద్యా సంవత్సరానికి పెదఅంబడిపూడి సెంటర్ స్థానంలో రెండు పరీక్ష కేంద్రాలు నిర్వహించేలా ప్రతిపాదనలు తయారు చేసి పంపాలని కోరారు. పరీక్షలు మాస్ కాపియింగ్‌కు అవకాశం కల్పించకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని చీఫ్ సూపర్ డెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, ఇన్విజిలేటర్‌లను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్‌లో ఉంచిన ప్రశ్న పత్రాలు, జవాబు పత్రాల బండిళ్లను ఆయన పరిశీలించారు.

పది పరీక్ష కేంద్రాల పరిశీలన

చినగంజాం: మండలంలోని చినగంజాం, కడవకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పబ్లిక్ పరీక్షలు రెండో రోజు మంగళవారం హిందీ సబ్జెక్టుకు సంబంధించి ప్రశాంతంగా జరిగాయి. చినగంజాం సెంటర్ లో పరీక్ష ప్రారంభానికి ముందు బాపట్ల ఎంఈఓ ఎస్ నిరంజన్ స్క్వాడ్ అధికారిగా హాజరై పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. కడవకుదురు ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని పరీక్ష జరుగుతున్న సమయంలో పరిశీలించి వారికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. హిందీ పరీక్షకు 255 మంది హాజరు కావాల్సి ఉండగా 214 మంది హాజరు కాగా 14 మంది గైర్హాజరయ్యారు. కడవకుదురులో 172 మంది హాజరయ్యారు. చినగంజాం పరీక్ష కేంద్రంతో అడివీధిపాలేనికి చెందిన పవిత్ర అనే విద్యార్థిని నీరసంగా ఉండడటంతో అక్కడే ఉన్న చినగంజాం పీహెచ్‌సీ సిబ్బంది చికిత్స అందించారు.

కారంచేడు: మండలంలోని స్వర్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను ఆకస్మికంగా ఎంపీడీఓ బీ బాబూరావు తనిఖీ చేశారు. మొత్తం 140 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 138 మంది హాజరయ్యారని, ఇద్దరు గైర్హాజరయ్యారని ఎగ్జామ్ చీఫ్ జే శేఖర్‌బాబు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ భాస్కరావులు తెలిపారు.

అద్దంకి రూరల్: అద్దంకిలోని ప్రభుత్వ బాలిక ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాల, చైతన్య పాఠశాల పరీక్ష కేంద్రాలను జిల్లా పరిశీలకుడు, అడిషనల్ డైరక్టర్ పాఠశాల విద్యాశాఖ కే. రవీంద్రనాథ్ రెడ్డి సందర్శించారు. స్క్వాడ్ బృందం, చినగంజాం మండల విద్యాశాఖాధికారి జీ. అజయ్‌బాబు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. రెండోరోజు హిందీ పరీక్షకు 1063 విద్యార్థులకుగాను 1055 మంది హాజరయ్యారు. ఈ సందర్భనలో ఎంఈవోలు గంగాధరరావు, సుధాకరరావు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిన నక్కబొక్కలపాడు వాసులు



పార్టీలో చేరిన కొరిశపాడు అంబేద్కర్ కాలనీ వాసులు

- హనిమిరెడ్డికి రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ
- మూడు గ్రామాల నుంచి 40 టీడీపీ కుటుంబాల చేరిక

బల్లికురవ: అద్దంకి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పానెం చిన హనిమిరెడ్డిని ప్రకటించటంతో గ్రామాల వారీగా టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరేందుకు కార్యకర్తలు, ఓటర్లు క్యూకడుతున్నారు. మంగళవారం మండలంలోని నక్కబొక్కలపాడు, కొణిదెన, కొప్పెరపాలెం గ్రామాలకు చెందిన 40 కుటుంబాలు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ముద్దపాటి శంకర్ ఆధ్వర్యంలో అద్దంకిలోని పార్టీ కార్యాలయంలో టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరారు. వీరందరికి హనిమిరెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానం పలికారు. పార్టీలో కష్టించి పనిచేసే ప్రతి కార్యకర్తకు, ఓటర్లకు గుర్తింపు తెస్తానని, తాను అద్దంకి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ప్రకటించారు. ఎల్లో మీడియాతో కలిసి సిట్టింగ్ ఎమ్మెల్యే దుష్ప్రచారాలు చేయిస్తున్నారని ఇదంతా ప్రజలు గమనిస్తునే ఉన్నారన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు మాత్రం నమ్మేస్థితిలో లేరన్నారు. చంద్రబాబు అంటేనే అబద్ధాలకు నిదర్శమని ఎద్దేవా చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీలు ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా వైఎస్సార్ సీపీ మాత్రం ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. రాబోయే రోజులు అన్నీ మా పార్టీదేదన్నారు. కార్యకర్తలు, నాయకులు ఈ 50 రోజులు కష్టపడితే విజయం తప్పక సాధిస్తామని ఆయన ధీమా వ్యకం చేశారు. అద్దంకిలో ప్రజాబలంతో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయటం ఖాయమని హనిమిరెడ్డి అన్నారు. పార్టీలో చేరిన వారిలో నక్కబొక్కలపాడు గ్రామానికి చెందినా తాతయ్యగారి రామయ్య, జంద్రాసుపల్లి సుందరరావు, పుల్లయ్య, సురేంద్ర, అజయ్, గెల్లా అజయ్, దూపాటి సందీప్, సంపతమ్మగారి దిబ్బయ్య, జంద్రాజు పల్లి దేవదాసు, గంద్రు శ్రీను, తదితరులు ఉన్నారు.

కొరిశపాడులో 15 కుటుంబాలు..

మేదరమెట్ల (అద్దంకి రూరల్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనపై ఆకర్షితులైన కొరిశపాడు గ్రామంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన 15 కుటుంబాలు టీడీపీని వీడి మంగళవారం అద్దంకిలోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. దైవాలరావూరు గ్రామానికి చెందిన సొసైటి మాజీ అధ్యక్షుడు గుండపనేని ఆనంద్, విద్యాకమిటి ఛైర్మన్ రావిసురేష్, వజ్జా సాంబశివరావు, నితిన్ మంగళవారం హనిమిరెడ్డిని అద్దంకిలోని పార్టీ కార్యాలయంలో కలిసి సంఘీభావం తెలియజేశారు.

వాలీబాల్‌లో సెయింట్ ఆన్స్ క్రీడాకారుల ప్రతిభ



విజేత క్రీడాకారులతో కళాశాల యాజమాన్యం

వేటపాలెం: జాతీయ స్థాయిలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ విద్యార్థులు ప్రతిభ కనర్చి విన్నర్స్‌గా నిలిచారని కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్ లక్ష్మణరావు మంగళవారం తెలిపారు. గుంటూరు చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ టెక్నాలజీ నిర్వహించిన నోవమ్–2024 (నేషనల్ యూత్ ఫెస్టివల్) సందర్భంగా జాతీయ స్థాయిలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో అంధ్రా, తెలంగాణా రాష్ట్రాల నుంచి 28 కళాశాలల నుంచి వాలీబాల్ జట్లు పాల్గొన్నాయని తెలిపారు. ఫైనల్ పోటీల్లో కాకినాడ కళాశాల జట్లను ఓడించి సెయింట్ ఆన్స్ జట్టు విన్నర్స్‌గా నిలిచారని వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు తెలిపారు. విన్నర్స్‌గా నిలిచిన జట్టుకి నగదు బహుమతితో పాటు ప్రతి కీడాకారులకు వ్యక్తిగత మెడల్స్‌ని అందజేసినట్లు తెలిపారు. క్రీడాకారులను ప్రిన్సిపాల్ ఎం వేణుగోపాలరావు, మేనేజర్ ఆర్‌వీ రమణమూర్తి, అధ్యాపకులు అభినందించారు.

ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు



అద్దంకిలో కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు



బల్లికురవ: కవాతు నిర్వహిస్తున్న మిలటరీ బలగాలు

అద్దంకి: ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు మేమున్నామంటూ పోలీసులు, కేంద్ర బలగాలు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పట్టణ సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా మండలంలోని కలవకూరు, ధర్మవరం, శంఖవరప్పాడు (రెడ్డిపాలెం) గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రజలు ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకునేందుకు వారికి పోలీసులు అండగా ఉంటారని చెప్పారు. ఎటువంటి అపోహలను నమ్మవద్దన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.

బల్లికురవలో..

బల్లికురవ: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్క ఓటరూ స్వేచ్ఛగా నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సంతమాగులూరు సీఐ నరసింహారావు కోరారు. మంగళవారం రాత్రి కేంద్ర పోలీసు బలగాలతో కొప్పెరపాడు, కూకట్లపల్లి, గొర్రెపాడు గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేదుకు రాజకీయ పార్టీలు, ఓటర్లు పోలీసు శాఖకు సహకరించాలన్నారు. అల్లర్లకు పాల్పడితే ఎంతటివారిపైనైనా రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు. ఈ కవాతులో కేంద్ర మిలటరీ బలగాలు, ఎస్సై పీ. నాగశివారెడ్డి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేష్‌ను కలిసిన నాయకులు



వెంకటేష్‌కు మద్దతు తెలుపుతున్న నాయకులు

చీరాల టౌన్: మండలం జాండ్రపేట పంచాయితీ పరిధిలో నాయకులు చీరాల వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి వారికి మద్దతు తెలపారు. కార్యక్రమంలో వెంకటేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేసి చీరాలలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాలరెడ్డి, సత్రం లవ్వకుమార్, మద్దు ప్రకాశరావు, పన్నెం దుర్గా మహేష్, సత్రం యోహాను, పీ వెంకటసుబ్బయ్య, పి.వెంకటేశ్వర్లు, కామంచి నాగేంద్రం, కామంచి నాగరాజు, అయిల స్వాములు, ఏ.బలరామిరెడ్డి, బండారు శ్రీనివాసరావు, పీ వెంకటేశ్వర్లు, సత్రం చంద్రశేఖర్బాబు, సత్రం అయ్యప్ప, పీ అయ్యప్ప కుమార్, పి.బాలసుబ్రమణ్యం, ఉప్పు పార్థసారథి, సజ్జ పవన్, జమ్మి ప్రసాద్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.